కృతనిశ్చయం, కుతూహలం @ ఆవిష్కరణలు

శక్తి వనరులు

- పారిశ్రామికీకరణ విప్లవాన్ని శీఘ్రతరం చేసే ఆవిష్కరణలు చేసినవారు శాస్త్ర జ్ఞానంలోని సాధారణ వ్యక్తులు.
- 1760-1800 మధ్య ఇంగ్లండ్‌లో పత్రికల ద్వారా కళ-సంఘం (1754లో స్థాపించబడినది) కార్యక్రమాల ద్వారా, ఉపన్యాసకుల యాత్రల ద్వారా 18వ శతాబ్దంలో వృద్ధి చెందిన కాఫీ గుహల ద్వారా ఈ జ్ఞాన తృష్ణ తీరుతుండేది.
- శాస్త్రీయ జ్ఞానం కంటే కృతనిశ్చయం, ఆసక్తి, కుతూహలం, అదృష్టం కారణంగానే నూతన ఆవిష్కరణలు చేశారు.

వస్త్ర పరిశ్రమ ఆవిష్కర్తలు

- వస్త్ర పరిశ్రమలో ఆవిష్కర్తలైన జాన్ కే, జేమ్స్, హార్‌గ్రీవ్స్‌లకు నేత, వడ్రంగంలలో నైపుణ్యం ఉన్నది. రిచర్డ్ ఆర్క్‌రైట్ జుట్టు కత్తిరించేవాడు, విగ్గులు తయారుచేసేవాడు.
- శామ్యూల్ క్రాంప్టన్‌కు సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఎడ్మండ్ కార్ట్‌రైట్‌కు యంత్ర చలనాలు (మెకానిక్స్) అంతగా తెలియవు. ఇతను సాహిత్యం, వైద్య, వ్యవసాయ శాస్త్రాలు చదివాడు. మొదట్లో మత గురువు కావాలనుకున్నాడు.
- అయితే దీనికి వ్యతిరేకంగా ఆవిరి యంత్రాలు రూపొందించినవారికి సంబంధిత జ్ఞానం ఎంతో కొంత ఉంది.
- థామస్ సావేరి సైనికాధికారి. థామస్ న్యూకోమెన్ కమ్మరి పని చేసేవాడు.
- అయితే జేమ్స్ వాట్‌కి మెకానిక్స్ (యంత్ర చలనాలపై)పై పూర్తి పట్టు ఉంది. రోడ్లు నిర్మించిన జాన్ మెట్‌కాఫ్‌కు చూపు లేదు.
- కాలువలు నిర్మించిన జేమ్స్ బ్రిండ్లే నిరక్షరాస్యుడు. ఇతనికి స్పెల్లింగ్ కూడా సరిగ్గా తెలిసేది కాదు.
- అతను నావిగేషన్ అనే పదం కూడా పలికేవాడు కాదు. కానీ అతడికి జ్ఞాపకశక్తి, ఊహాశక్తి, ఏకాగ్రత అమోఘంగా ఉండేవి.

మారిన జీవితాలు

- ఈ కాలంలో ప్రతిభగలవారు విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశపెట్టారు. ధనికులు నష్టాలకు వెరవకుండా డబ్బు పెట్టుబడి పెట్టారు. వారి సంపద వృద్ధి చెందింది. సరుకులు, ఆదాయాలు, సేవలు, జ్ఞానం, ఉత్పాదక సామర్థ్యం వంటి రూపాలలో సంపద పెరిగింది.
- 1750లో 50,000కి మించి జనాభా గల నగరాలు 2 ఉండగా, 1850 నాటికి 29 పెరిగాయి. అయితే ఈ పట్టణాలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారు.
- కొత్తగా పట్టణాలకు వచ్చినవారు పట్టణం మధ్యలో లేదా కర్మాగారం వద్ద అప్పటికే కిక్కిరిసిన మురికివాడల్లో నివసించాల్సి వచ్చేది.
- పట్టణ ధనికుల స్వచ్ఛమైన గాలి, నీరు దొరికే పట్టణ బయట అంచులకు మారడం ద్వారా కాలుష్యాన్ని తప్పించుకున్నారు.
- 1783లో కార్మికుల కోసం కోల్‌బ్రూక్‌డేల్‌లో వరుస ఇళ్లు నిర్మించారు.
- డర్బీల ఇళ్లకు 1835లో విలియం వెస్ట్‌వుడ్ గొప్ప పెయింటింగ్ వేశాడు.

తొలి ఫ్యాక్టరీల్లో పని పరిస్థితులు

- నూతన యంత్రాల రాకతో పరిశ్రమల్లో భారీ మార్పులు వచ్చాయి. నైపుణ్యం లేని కార్మికులు కూడా యంత్రాలతో పనిచేసేవారు.
- నైపుణ్యం గల శ్రామికుల స్థానంలో స్త్రీలు పిల్లలను అతితక్కువ వేతనాలకు కర్మాగారాల్లో నియమించేవారు.
- యంత్రాల ఖరీదు బాగా అధికంగా ఉండటం వల్ల సాధారణ హస్తకళ కార్మికులకు ఖర్చును భరించే శక్తి ఉండదు. ధనిక వర్తకులు మాత్రమే యంత్ర ఆధారిత ఫ్యాక్టరీలు నిర్మించేవారు.
- కార్మికులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8-30 గం.ల వరకు పనిచేసేవారు. మధ్యలో 1గంట మాత్రమే భోజన విరామం ఉండేది. సాయంత్రానికి అలసిన కార్మికులను కొరడా, ముల్లు కర్రలతో యజమానులు బెదిరిస్తూ పని చేయమని ఒత్తిడి చేసేవారు.
- వ్యవసాయ భూముల్లో ఉపాధి లేకపోవడం, చిన్న చిన్న చేతివృత్తులు కూడా అంతరించిపోవడం వల్ల వీరు కర్మాగారాలపై ఆధారపడవలసి వచ్చింది.
- ఫ్యాక్టరీ గనులు కార్మికులు సంఘాలుగా ఏర్పడి పని పరిస్థితుల మెరుగుదలకు పోరాటాలు చేపట్టారు.
- వీరు 8-10 పనిగంటలు, అధిక వేతనాలు, 14 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించకూడదనే డిమాండ్లు చేశారు.
- ప్రస్తుతం ఫ్యాక్టరీలు కూడా మారాయి. అన్ని రకాల పనులు కంప్యూటర్ల సూచనల ద్వారా పనిచేసే యంత్రాలు నిర్వహిస్తున్నాయి. కార్మికులను కనీస సంఖ్యలో మాత్రమే నియమిస్తున్నాయి.
- కార్మికుల్లో సగటు జీవిత కాలం చాలా తక్కువగా ఉండేది. 1842లో నిర్వహించిన సర్వే ప్రకారం..

ప్రదేశం	సగటు వయస్సు
బర్మింగ్‌హాం	15 సం.
మాంచెస్టర్	17 సం.
డర్బీ	21 సం.

- పారిశ్రామిక నగరాల్లో మరణాలు అధికంగా ఉండేవి. పిల్లల్లో సగం మంది ఐదు సంవత్సరాలు దాటి బతికేవారు కాదు.
- నీటి కాలుష్యం వల్ల కలరా, టైఫాయిడ్, గాలి కాలుష్యం ద్వారా క్షయ వంటి వ్యాధులు వ్యాపించి కార్మికులు మరణించారు.
- 1832లో కలరా వ్యాపించడం వల్ల 31,000 మందికి పైగా మరణించారు. ఈ రోగాలు అర్థం చేసుకొని చికిత్స చేసే వైద్యశాస్త్రం అభివృద్ధి చెందలేదు.

మహిళలు, పిల్లలు

- లాంక్‌షైర్, యార్క్‌షైర్‌లలో నూలు వస్త్ర పరిశ్రమల్లో, బర్మింగ్‌హాంలోని లోహ పరిశ్రమలో మహిళలే ప్రధాన పనివారుగా ఉండేవారు.
- బర్మింగ్‌హాంలోని గిల్డ్ గుండీల కర్మాగారాల్లో 1850లో కార్మికులుగా 2/3వ వంతు మహిళలు లేదా పిల్లలుండేవారు.
- కర్మాగారాల్లో పిల్లలు విరామం లేకుండా గంటల తరబడి పని చేయాల్సి వచ్చేది. పురుషుల కంటే తక్కువ వేతనానికి స్త్రీలు పని చేయాల్సి ఉండేది.

పారిశ్రామిక విప్లవం ముందు..

- పల్లెల్లో పేద ప్రజల పిల్లలు పొలాల్లో, ఇళ్లల్లో పని చేస్తుండేవారు.
- అయితే కాలాలను బట్టి ఈ పని పగటి పూట ఉండేది. వారిని తల్లిదండ్రులో, బంధువులో గమనిస్తూ ఉండేవారు.
- అలాగే మహిళలు వ్యవసాయ పనులు చేసే వారు. పశుపాలన చేసేవారు. కట్టెపుల్లలు తెచ్చేవారు. ఇంటివద్ద రాట్నం మీద నూలు వడికేవారు.



పారిశ్రామిక విప్లవం తర్వాత..

- పురుషుల కొద్దిపాటి ఆదాయానికి తోడుగా మహిళలు, పిల్లలు సంపాదించడం తప్పనిసరి.
- యంత్రాల వినియోగం పెరిగి కార్మికుల అవసరం తగ్గుతుండటంతో పారిశ్రామికవేత్తలు పని తక్కువ కూలీకి పని చేయడానికి మహిళలను పనిలో పెట్టుకునేవారు.
- ఆదివారం కూడా యంత్రాలు శుభ్రం చేయడం వల్ల పిల్లలు తాజా గాలి, వ్యాయామం ఉండేది కాదు.
- బొగ్గు గనుల్లో పిల్లలను కఠినమైన పనుల్లో నియమించేవారు.
- నూలు వడికే జెన్నీ వంటి యంత్రాలను బాల కార్మికుల చిన్న శరీరాలు పని చేయడానికి అనువుగా తయారు చేశారు.
- యంత్రాల్లో పిల్లల జుట్టు ఇరుక్కుపోవడమే కాకుండా చేతులు నలిగిపోయేవి.
- బొగ్గు గనుల కూడా ప్రమాదకరంగా ఉండేవి. గనుల పై కప్పులు కూలిపోయేవి. పేలుళ్ల వల్ల కార్మికులకు గాయాలయ్యేవి.
- లోతుగా ఉండి సన్నటి దారుల్లో పెద్దవారు వెళ్లలేని బొగ్గు ఉండే ప్రాంతాలకు వెళ్లడానికి గని యజమానులు పిల్లలను పంపించేవారు.
- బ్రిటిష్ కర్మాగారాల రికార్డుల ప్రకారం కర్మాగార కార్మికులు పని మొదలు పెట్టిన వయస్సు 50 శాతం మంది 10 సంవత్సరాల్లోపు, 28 శాతం మంది 14 సంవత్సరాలలోపు ఉండేవారు.
- 1816లో బ్రిటిష్ పార్లమెంటు కమిటీ బాలకార్మికుల గురించి సేకరించిన సమాచారం

1. లండన్ నుంచి వచ్చిన 8-15 సంవత్సరాల వయస్సుగల వారిని నియమించుకునేవారు.
2. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేసేవారు.
3. వారు 21 సంవత్సరాలు వచ్చే వరకు అప్రెంటిస్‌లుగా ఉండేవారు
4. 15 గంటలు నిలబడి పనిచేయాల్సి వచ్చేది.

జర్మనీ, ఫ్రాన్స్‌ల్లో పారిశ్రామికీకరణ

- పారిశ్రామికీకరణ 18వ శతాబ్దంలో మొదట ఇంగ్లండ్‌లో ప్రారంభమైంది
- జర్మనీ, ఫ్రాన్స్‌ల్లో 1850, 1870 నాటికి గాని పారిశ్రామిక ఉత్పత్తి ప్రాధాన్యం సంతరించుకోలేదు.
- 1830ల్లో రైల్వేలు మొదలుకావడంతో జర్మనీ, ఫ్రాన్స్‌ల్లో పారిశ్రామికీకరణ ప్రారంభమైనది.
- 1850 నాటికి వివిధ జర్మనీ రాష్ట్రాల్లో ఇంగ్లండ్‌తో పోలిస్తే సగం, ఫ్రాన్స్‌తో పోలిస్తే రెట్టింపు రైలు మార్గాలు ఏర్పడ్డాయి.
- సైలీషియా, రైన్‌లాండ్, రూర్‌లోని బొగ్గు గనులు, బోహీమియాలోని ఇనుప నిల్వలతో ప్రష్యాలో ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందింది.
- 1870 నాటికి జర్మనీ ఏకీకరణ చెందకపోవడం, ఫ్రాన్స్ విప్లవాలతో అల్లకల్లోలంగా ఉండటంతో పారిశ్రామికాభివృద్ధి ఆలస్యమైంది.
- ఇంగ్లండ్‌కు వలసలుండగా, జర్మనీ, ఫ్రాన్స్‌లకు వలసలు లేవు.
- జర్మనీ పారిశ్రామికీకరణలో ఆ దేశ ప్రభుత్వం ఎంతగానో సహకరించింది.
- 1. పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించింది.
- 2. రోడ్డు రైలు మార్గాలు గనుల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టింది.
- 3. ఆయుధ కర్మాగారాల స్థాపనకు ప్రోత్సహించింది.
- 4. కార్మిక వర్గ ఉద్యమాలను నియంత్రించి, కార్మికులకు బీమా ఇతర సామాజిక ప్రయోజనాలను కల్పించింది.
- బ్రిటన్ అమెరికాలు సాధించిన సాంకేతికాభివృద్ధి వల్ల జర్మనీ పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయి.
- విదేశీ సాంకేతికత పరిజ్ఞానం దిగుమతికి అవసరమైన నిధులను జర్మనీ బ్యాంక్‌లు సమకూర్చాయి.
- మొదట నూలు మిల్లులు యంత్రాల తయారీ వంటి కీలక పరిశ్రమలతో ఇంగ్లండ్ ఆధిపత్యాన్ని జర్మనీ అంగీకరించాల్సి వచ్చింది.
- అయితే కొద్ది కాలంలోనే జర్మనీ కొత్త తరం పరిశ్రమలైన ఇనుము, ఉక్కు, రసాయనిక, విద్యుత్ పరిశ్రమలు అభివృద్ధి చేసి బ్రిటన్‌ను మించిపోయింది.
- 1810లో ఎస్సెన్‌లో ఆల్ఫ్రెడ్ క్రుప్ ప్రారంభించిన ఒక చిన్న ఇనుము బట్టి 1870 నాటికి పెద్ద కర్మాగారంగా మారింది. వీరు రైలు పెట్టెలు, ఆయుధాలు తయారు చేశారు.
- ప్రపంచంలో అతిపెద్ద ఆయుధ కర్మాగారాన్ని క్రుప్ కుటుంబం స్థాపించింది.
- 1887 నాటికి 46 దేశాలకు ఆయుధాలు సరఫరా చేసింది.
- మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఫిరంగి దళానికి క్రుప్ కర్మాగారాలు ఫిరంగులు తయారు చేశారు.
- 1933లో జర్మనీలో జరిగిన సాధారణ ఎన్నికల్లో క్రుప్ కుటుంబం హిట్లర్‌కు మద్దతు ఇచ్చింది.
- జర్మనీ ఇతర దేశాలను ఆక్రమించుకోవడంతో కొత్త భూములను ఆల్ఫ్రెడ్ క్రుప్ చేజిక్కించుకున్నాడు.
- నాజీ శిబిరాల్లోని బానిసలను క్రుప్ కర్మాగారాల్లో కార్మికులుగా పనిచేయించుకునేవారు.
- 1866లో వెర్నెర్ సీమెన్స్ విద్యుత్ డైనమో కనుక్కోవడంతో జర్మనీ విద్యుత్ పరిశ్రమలో అగ్రగామిగా నిలిచింది.
- 1870ల్లో ఫ్రాన్స్ ఓడిపోయి 1871లో సమైక్య జర్మనీ ఏర్పడటంతో జర్మనీ పారిశ్రామికీకరణ వేగం పుంజుకుంది.
- ఫ్రాన్స్ నుంచి జర్మనీ స్వాధీనం చేసుకున్న లోరైన్ గనులు జర్మనీ పరిశ్రమలకు లభించాయి.
- 20వ శతాబ్దం నాటికి జర్మనీ, ఇంగ్లండ్‌ను పారిశ్రామికంగా సవాలు చేసే స్థాయికి చేరుకుంది.
- పెద్ద పెద్ద బ్యాంకులు సమకూర్చిన పెట్టుబడుల ద్వారా అమెరికా, బ్రిటన్‌ల నుంచి దిగుమతి చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానంతో జర్మనీ పరిశ్రమలు పెద్ద పెద్ద యూనిట్లను నెలకొల్పాయి. ఇవి పరిమాణంలో, విస్తృతిలో బ్రిటిష్ పరిశ్రమలను 'సైతం మించిపోయాయి.
- బొగ్గు ఉత్పత్తిలో బ్రిటన్ ఆధిపత్యం వహిస్తే జర్మనీ ఉక్కు ఉత్పత్తిలో ముందున్నది.
- జర్మనీ సైనిక నావికా దళాలను బలోపేతం చేయడానికి ఆ దేశపు పారిశ్రామిక ఉత్పత్తిలో అధిక భాగం వినియోగించడం బ్రిటన్, ఫ్రాన్స్‌లకు ఆందోళన కలిగించింది.
- ఫ్రాన్స్ 19వ శతాబ్దం చివరి నాటికి అధిక శాతం ప్రజలు చిన్న చిన్న కమతాలను సాగు చేసే గ్రామీణ దేశంగానే ఉంది.
- పట్టణాల్లో కర్మాగారాలు స్థాపించడం కంటే తమ ఇళ్లల్లో పనిచేసే గ్రామీణ శ్రామికులకు పని ఇవ్వడం ఉత్పత్తిదారులకు లాభసాటిగా ఉంటుంది.
- గ్రామీణ ఇళ్లల్లో ఉత్పత్తి 1850 తర్వాత తగ్గుముఖం పట్టడంతో ప్రజల ఆర్థిక కష్టాలకు గురయ్యారు.
- కానీ ఫ్రాన్స్‌లో యాంత్రీకరణ నిదానంగా సాగింది. 1860 తర్వాత ఫ్రాన్స్‌లో రైలు, రోడ్డు మార్గాలు విస్తరణ చెందడంతో పారిశ్రామికీకరణ వేగవంతమైంది.
- కానీ ఫ్రాన్స్‌లో అప్పుడు ఇవ్వగల పెద్ద బ్యాంక్‌లు స్థాపించకపోవడం ఒక లోపం.
- ఫ్రెంచి ఉత్పత్తిదారుల్లో చాలా మంది కుటుంబ వనరులపై ఆధారపడవలసి వచ్చింది.
- ఫ్రాన్స్‌లో బొగ్గు గనులు విస్తారంగా లేకపోవడం వల్ల భారీ పరిశ్రమలు వేగంగా వృద్ధి చెందలేదు.
- దీంతో వినియోగ వస్తువులైన వస్త్రాల వంటి వాటిపై ఫ్రాన్స్ దృష్టి కేంద్రీకరించింది. దీనివల్ల ఫ్రాన్స్ చిన్న స్థాయి వ్యాపార దేశంగానే మిగిలింది.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్

విద్య, ఉద్యోగ సమాచారం

సీనియర్ అనలిస్ట్ పోస్టులు..

నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఏబీఎఫ్‌ఐడీ)లో ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 92
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ అనలిస్ట్, అనలిస్ట్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **వెబ్‌సైట్:** https://nabfid.org

ఎస్‌బీఐలో...

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 24
- **వెబ్‌సైట్ :** https://www.sbi.co.in

హెచ్‌ఎల్ ఎల్ లైఫ్‌కేర్‌లో..

హెచ్‌ఎల్ ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 1217
- **పోస్టులు:** అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ డయాలసిస్ టెక్నీషియన్, అకౌంటెంట్ కమ్ స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్, అడ్మిన్ అసిస్టెంట్, సెంటర్ మేనేజర్
- **దరఖాస్తు:** ఈ-మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** జూలై 17
- **వెబ్‌సైట్:** http://www.lifecarehll.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: విద్యాదృక్పథాలు, గ్రూప్స్: కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రామీ అవార్డును ఏ రంగంలో కృషి చేసిన వారికి ఇస్తారు?

G.K. & CURRENT AFFAIRS

1. 2024 సంవత్సరానికి మిడిల్ ఈస్ట్ అండ్ నార్త్ ఆఫ్రికా ప్రాంతంలో ఉన్నవారికి కేంబ్రిడ్జ్ ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందిన వారు?
1) సారా జాన్సన్ 2) గినా జస్టస్
3) ఎమిలీ స్మిత్ 4) డేవిడ్ బ్రౌన్

2. గ్రీన్ ఆస్కార్‌గా పిలిచే విట్లీ గోల్డ్ అవార్డ్ - 2024 పొందిన వారు?
1) రామన్ సుకుమారన్
2) బృందాదేవి 3) కృష్ణమూర్తి
4) పూర్ణిమాదేవి బర్మన్

3. ప్రపంచ ప్రెస్ ఫొటో ఆఫ్ ది ఇయర్ అవార్డ్ -2024 గ్రహీత ఎవరు?
1) మహ్మద్ సలీమ్ 2) అహ్మద్ హసన్
3) ఫాతిమా అలీ 4) ఇబ్రహీం ఖాన్

4. కిస్ హ్యూమానిటేరియన్ అవార్డ్ 2021 గ్రహీత ఎవరు?
1) రతన్ టాటా
2) ఎన్ చంద్రశేఖరన్
3) అచ్యుత సమంత 4) రికోకేజ్

5. అంతరిక్షరంగంలో చేసిన సేవలకు ఇచ్చే ఆర్యభట్ట అవార్డు పొందిన వారిని గుర్తించండి.
1) జీ సతీష్ రెడ్డి
2) పావులూరి సుబ్బారావు
3) రాజగోపాలాచారి
4) అవినాశ్ చందర్

6. స్కైట్రాక్స్ బెస్ట్ ఎయిర్ పోర్ట్ ఇన్ ఇండియా, సౌత్ ఆసియా 2024ను ఏ నగరంలోని విమానాశ్రయం పొందింది?
1) న్యూఢిల్లీ 2) హైదరాబాద్
3) ముంబయి 4) బెంగళూరు

7. 15వ సీఐడీసీ విశ్వకర్మ అవార్డును పొందిన సంస్థ ఏది?
1) ఐఓసీఎల్ 2) గెయిల్
3) సీఐడీసీ 4) ఐజీజీఎల్

8. 2024 జాతీయ ఫేమ్ అవార్డ్‌తో విదేశాల్లో ఉత్తమ దంత వైద్య నిపుణుల టైటిల్‌ను పొందిన వారు?
1) గౌహర్ ఖాన్ 2) దియామీర్జా
3) కార్తీక్ కొమ్మురి
4) నారాయణ మూర్తి

9. పునరుత్పాదక ఇంధన ఫైనాన్సింగ్ రంగంలో స్కోచ్ ఈఎస్‌జీ అవార్డ్‌ను 2024 సంవత్సరానికి పొందిన సంస్థ ?
1) ఎన్‌టీపీసీ లిమిటెడ్
2) ఆర్‌ఈసీ లిమిటెడ్
3) టాటా పవర్
4) అదానీ గ్రీన్ ఎనర్జీ

10. 2024 సంవత్సరానికి అంతర్జాతీయ సాంస్కృతిక అవార్డ్ పొందింది?
1) మీనా చరందా 2) రాజేష్ కుమార్
3) పూజా శర్మ 4) సునీల్ వర్మ

11. టైమ్స్ పవర్ ఐకాన్ 2024 అవార్డ్ గ్రహీత?
1) అదాశర్మ 2) కిరణ్‌కుమార్
3) రాహుల్ రెడ్డి 4) విజయ్ జైన్

12. 2024 గ్లోబల్ ఇనీక్వాలిటీ రీసెర్చ్ అవార్డ్స్‌గహీతలు?
1) బినా అగర్వాల్, జేమ్స్ అండర్సన్
2) థామస్ పికెట్టీ, ఎస్తేర్ డఫ్లో
3) బినా అగర్వాల్, జేమ్స్ కె.బోయేసే
4) అమర్త్య సేన్, మార్తా నుస్సాబౌమ్

13. 2023 సంవత్సరానికి 33వ సరస్వతి సమ్మాన్ అవార్డ్ పొందింది?
1) ధర్మరాజ్ 2) హరివంశ్ రాయ్
3) ప్రభావర్మ 4) శివశంకరి

14. 2024 ప్రతిష్ఠాత్మక సంగీత కళానిధి అవార్డ్ పొందింది?
1) భాగవతుల సేవారామ శర్మ
2) చెంగల్‌పేట రంగనాథ్
3) సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్
4) తోడూర్ మాడభూషి కృష్ణ

15. తన దాతృత్వ కార్యక్రమాల కోసం పీవీ నరసింహారావు స్మారక అవార్డ్‌ను పొందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎవరు?
1) రతన్ టాటా
2) అనంత్ అంబానీ
3) అజీమ్ ప్రేమ్‌జీ
4) ఆనంద్ మహీంద్రా

16. గ్రామీ అవార్డులను ఏ రంగంలో కృషి చేసిన వారికి ఇస్తారు?
1) సినిమా 2) జర్నలిజం
3) సంగీతం 4) శాంతి

PERSPECTIVE IN EDUCATION

17. వేద విద్య గురించి సరికాని ప్రవచనం?
1) వేద విద్య సార్వజనీన విద్య
2) వేద విద్య ఆరంభ ఉత్సవం ఉపనయనం
3) వేదకాలం రాత సాధనాలు భోజపత్రాలు
4) మలివేద కాలంలో స్త్రీ విద్య నిషేధించబడింది

18. వేద విద్య గురించి సరైన ప్రవచనం?
ఎ. వేద విద్య నిర్వహించే కాలం 10 సంవత్సరాలు
బి. వేద విద్య కాలంలో శూద్రులకు విద్య ఐచ్ఛికం
సి. వైదిక విద్య దక్షిణ భారతంలో కంచి ప్రసిద్ధి
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ 4) ఎ, సి

19. బౌద్ధ విద్య లక్ష్యం కానిది?
1) విముక్తి 2) సత్యసందమైన ప్రవర్తన
3) సత్‌శీలం 4) నిరాడంబరత

20. బౌద్ధ విద్యతో సంబంధం లేని అంశం?
1) బౌద్ధ విద్యార్థులను సమనేరులని పిలుస్తారు
2) బౌద్ధ విద్య కేంద్రాలు విహారాలు, మఠాలు
3) బౌద్ధ విద్య ప్రాథమిక విద్య వ్యవధి 10 సంవత్సరాలు
4) బౌద్ధ విద్యలో వృత్తి విద్యలు అంతర్భాగం

21. కింది వాటిలో సరికానిది?
1) వ్యక్తి తీర్థయాత్రలు సందర్శించే దశ వానప్రస్థం
2) బౌద్ధుల ఉన్నత విద్య ఉత్సవం ఉపసంపద
3) దేశంలో ఇస్లాం విద్యకు ఆరంభకుడు గజనీమహ్మద్
4) జైన విద్యా కేంద్రాలు భాపదులు

22. జైన విద్యకు చెందిన త్రిరత్నాలు కానిది?
1) సమ్యక్ జ్ఞానం 2) సమ్యక్ వాక్కు
3) సమ్యక్ దర్శనం 4) సమ్యక్ చరితం

23. కింది వాటిలో మధ్యయుగ విద్య లక్షణం కానిది?
1) మత ప్రాధాన్యత విద్యా విధానం
2) వృత్తి విద్యలకు స్థానం ఇచ్చారు
3) నాటి చెక్క/ కలప పుస్తకాలు టాక్టస్
4) టంఘు మెడల్స్ ప్రతిభ గల వారికి అందించేవారు

24. కింది వాటిలో సరైన జత?
1) మక్తాబ్‌లు - ఉన్నత విద్యా కేంద్రాలు
2) మదర్సాలు - ప్రాథమిక విద్యా కేంద్రాలు
3) కార్ఖానాలు - వృత్తి విద్యా కేంద్రాలు
4) పరిషత్‌లు - కరికులమ్ తయారీ కేంద్రాలు

TELUGU METHOD

25. కింది మొదటి వరుసలోని బ్లూమ్స్ జ్ఞానాత్మక రంగంలోని వర్గీకరణకు సంబంధించి నామవాచక పదాలకు, రెండో వరుసలోని క్రాత్‌హోల్, అండర్సన్‌ల వర్గీకరణలోని క్రియా పదాలతో జతపరచండి.

అ. జ్ఞానం	1. విలువ కట్టడం
ఆ. అవబోధం	2. సృజించడం
ఇ. సంశ్లేషణ	3. అవగాహన చేసుకోవడం
ఈ. మూల్యాంకనం	4. ధారణ కలిగి ఉండటం

1) అ-1, ఆ-2, ఇ-3, ఈ-4
2) అ-4, ఆ-2, ఇ-3, ఈ-1
3) అ-4, ఆ-3, ఇ-2, ఈ-1
4) అ-3, ఆ-2, ఇ-4, ఈ-1

26. జ్ఞానాత్మక రంగానికి సంబంధించి సరైనవి గుర్తించండి.
ఎ. విషయ సంబంధ జ్ఞానం, భావన సంబంధ జ్ఞానం, విధాన పరమైన/ ప్రక్రియా పరమైన జ్ఞానం, అధిసంజ్ఞానాత్మక జ్ఞానం అనే నాలుగు రకాలైన జ్ఞానాలు ఉంటాయి.
బి. అధిసంజ్ఞానాత్మక జ్ఞానంలో సంజ్ఞానాత్మక ప్రక్రియలకు సంబంధించిన జ్ఞానం, విద్యార్థి స్వీయ సంజ్ఞానాత్మకతకు సంబంధించిన జ్ఞానం ఇమిడి ఉంటాయి
సి. అండర్సన్, క్రతాలు జ్ఞాన రంగాన్ని 'ద్విముఖం'గా మార్చారు
డి. జ్ఞానాన్ని విషయ సంబంధంగా, సంజ్ఞానాత్మక ప్రక్రియకు సంబంధించినదిగా రెండు విధాలుగా ప్రతిపాదించినవి
జ్ఞానం, అవగాహన, మానసిక చలనాత్మక నైపుణ్యాల ద్వారా కలిగిన పరిష్కారం వల్ల విద్యార్థి భావావేశ రంగంలోకి ప్రవేశిస్తాడు
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

27. భావావేశ రంగంలోని లక్ష్యాలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించారు?
1) సమన్వయీకరణం అనే అంశం ఆధారంగా
2) అంతరవృద్ధి అనే లక్షణం ఆధారంగా
3) సరళత నుంచి క్లిష్టత అనే అంశం ఆధారంగా
4) క్లిష్టత నుంచి సరళత అనే అంశం ఆధారంగా

28. భావావేశ రంగంలోని లక్ష్యాల సరైన వరుసక్రమాన్ని గుర్తించండి.
1) లక్షణీకరణ - వ్యవస్థీకరణ -మూల్యనిర్ధారణ - ప్రతిస్పందించడం - గ్రహించడం
2) గ్రహించడం - ప్రతిస్పందించడం - లక్షణీకరణ - వ్యవస్థీకరణ - మూల్యనిర్ధారణ
3) గ్రహించడం - ప్రతిస్పందించడం - మూల్యనిర్ధారణ - లక్షణీకరణ - వ్యవస్థీకరణ
4) గ్రహించడం - ప్రతిస్పందించడం - మూల్యనిర్ధారణ - వ్యవస్థీకరణ - లక్షణీకరణ

29. మానసిక చలనాత్మక రంగానికి సంబంధించి సరైనవి గుర్తించండి.
ఎ. దవే(1962), సింప్సన్(1972), హెరోస్ (1972) లు ప్రచురించారు
బి. మెదడు ద్వారా కండరాల, అవయవాల కదలికను సమన్వయం చేసుకునే శక్తి ఈ రంగ లక్ష్యాన్ని నిర్ణయిస్తుంది
సి. చేతిరాత, భాషణం, వ్యాయామం, ప్రయోగశాల కృత్యాలు, సాంకేతిక విద్య మొదలైనవి మానసిక చలనాత్మక రంగానికి ఉదాహరణలు
డి. జ్ఞానాత్మకరంగం, భావావేశరంగాల్లో విద్యార్థి సంపాదించిన సామర్థ్యాల ఫలితంగా మానసిక చలనాత్మక రంగంలో అభివృద్ధి జరుగుతుంది
1) ఎ, డి 2) ఎ, బి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

30. మానసిక చలనాత్మరంగంలోని లక్ష్యాలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించారు?
1) సమన్వయీకరణ
2) అంతరవృద్ధి
3) సరళత నుంచి క్లిష్టత
4) క్లిష్టత నుంచి సరళత

31. తెలుగు భాషా బోధనాలక్ష్యాలు - స్పష్టీకరణలకు సంబంధించి సరైన ప్రవచనం?
ఎ. 1990 నుంచి కనీస అభ్యసన సామర్థ్యాల ఆధారంగా తెలుగు భాషా బోధన జరిగింది
బి. 1974-2013 వరకు ప్రాథమిక దశ నుంచి సెకండరీ స్థాయి వరకు ప్రథమ భాషగా తెలుగు బోధనను ఈ లక్ష్యాల ఆధారంగా నిర్వహించారు
సి. SCERT 1972-73 నుంచి మాధ్యమిక, సెకండరీ స్థాయిలో (6-10) తెలుగు భాషా బోధన లక్ష్యాలు-స్పష్టీకరణలు నిర్ణయించారు
డి. తెలుగు భాషా బోధనకు 10 లక్ష్యాలు ప్రతిపాదించారు
1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
3) సి, డి 4) ఎ, సి

32. అవగాహన లక్ష్యానికి సంబంధించి సరైన స్పష్టీకరణలు గుర్తించండి.
ఎ. నానార్థాలు, వ్యతిరేకార్థాలు చెప్పగలగడం
బి. భావాలను, సంఘటనలను